# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 26-1-2026 | పేజీలు : 10




### మేడారం పనులను క్షేత్ర స్థాయిలో

## పర్యవేక్షించిన మంత్రి సీతక్క

- చిలకలగుట్ట,ట్రైబల్ మ్యూజియం సందర్శన
- భక్తులకు లోటుపాట్లు లేకుండా చర్యలు


ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్?, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా చిలకల గుట్ట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు,మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు.అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి,అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు.

మిగతా 3లో...

# టికెట్ వచ్చేవరకూ ఉత్కంఠే

- ఒక్కో కౌన్సిలర్ టికెట్‌కు ఒకే పార్టీలో నలుగురుకిపైగా పోటీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లోనే పోటీ ఎక్కువ

వరంగల్ : జిల్లావ్యాప్తంగా ఒక్కొ కౌన్సిలర్ టికెట్‌కు నలుగురుకు పైగా పోటీ పడుతున్నా రు. అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో ఈ పోటీ తీవ్రంగా ఉంది. మాజీ కౌన్సిలర్లతోపాటు కొత్తగా పోటీ చేయాలని పలువురు తహతహలాడుతున్నారు. ఖర్చుకు వెనుకాడబోమని.. టికెట్ ఇప్పించాలని కొత్తవారు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వార్డులలో సర్వే కూడా చేయిస్తోంది. ఏజెన్సీల ద్వారా వార్డుల సర్వే చేయించి ఎవరికి టికెట్ ఇస్తే గెలుపు అవకాశాలు ఉంటాయో బేరీజు వేస్తున్నారు. పోటీలో నిలబడే వారు గట్టి అభ్యర్థులను ఎంపిక చేయాలని నిర్ణయం తీసుకుంది. పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టారు. ఇంటింటికీ తిరుగుతూ తమను ఆశీర్వదించాలని కోరుతున్నారు. కొంతమంది కేవలం డబ్బులు ఖర్చు పెట్టి గెలవాలని చూస్తుండగా, మరికొంతమంది తాము నిత్యం ప్రజల్లో ఉండేవారమని, తమను గెలిపిస్తే ఎటువంటి సమస్యనైనా పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారు. జిల్లాకేంద్రంలో ఒక వార్డు బీసీ లేదా జనరల్ అవుతుందని ఆశించిన అభ్యర్థి గత ఐదేళ్లలో లక్షల్లో ఖర్చు చేశాడు. తీరా చూస్తే అ వార్డు ఎస్సీకి రిజర్వ్ అయ్యింది. దీంతో పూర్తిగా నిరాశలో ఉన్నారు. ఎంతోమంది అభ్యర్థులు తాము గతంలో గెలిచిన వార్డులు కాకుండా కొత్తవాటిని ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. కొత్తగా మళ్లీ ఆయా వార్డుల్లో పరిచయాలు పెంచుకోవాల్సి వస్తుంది. భారతీయ జనతా పార్టీ కూడా అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ, సీపీఎం, సీపీఐలు కూడా బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేయాలని సిద్ధంగా ఉన్నాయి. కొంతమంది ఏ పార్టీ టికెట్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగాలని చూస్తున్నారు. ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు స్వతంత్రంగా తమ సత్తా చాటాలని ఉరకలేస్తున్నారు. మొత్తం మీద ఈసారి బ్యాలెట్ పేపర్‌లో 10 మందికి తక్కువ కాకుండా అభ్యర్థులు రంగంలో ఉండే అవకాశం ఉంది.





### కబ్జా చేర నుంచి "మున్నూరు కాపు సంఘం

## కమ్యూనిటీ హాల్"ను కాపాడండి

- ఎంబి రికార్డు అయిన పిల్లర్లను కులగొట్టిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి
- అధికారులను వేడుకున్న కొత్తగూడెం గ్రామ మున్నూరుకాపు సంఘం నాయకులు గ్రామస్తులు

4 లో..



## కరాటే మాస్టర్ల సభ్యత్వం స్వీకరణ

ఏటూర్ నాగారం జనవరి 25 ప్రజా జ్యోతి :

ములుగు జిల్లా స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం విజయవంతంగా జరిగినట్లు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం.డి. అబ్బు తెలిపారు.



తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామస్వామి ఆదేశాల మేరకు, 2026 జనవరి ఆదివారం ఏటూర్ నాగారం లోని కరాటే అకాడమీలో ఈ సమావేశం నిర్వహించబడిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కే మెంబర్షిప్ జారీ, అలాగే 2026 ఫిబ్రవరి 3వ 4వ తేదీలలో నిర్వహించనున్న కే రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్ జిల్లా నుంచి పాల్గొనబోయే క్రీడాకారుల ఎంపిక వారికి ఇవ్వాల్సిన శిక్షణ, తయారీ చర్యలపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. అలాగే సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్టు పాల్గొనడం, జిల్లా స్థాయి కరాటే కార్యకలాపాలు, రాబోయే ఈవెంట్ల ప్రణాళిక, ప్లేయర్ రిజిస్ట్రేషన్, కరాటే మాస్టర్ల మెంబర్షిప్ స్వీకరణ వంటి కీలక అంశాలపై పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు, కోచ్?లు, క్లబ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## దొనికెల రాఘవులు మృతి చాలా బాధాకరం

**- డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్**

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా గోవిందరావు పేట మండల దుంపెల్లిగూడెం గ్రామానికి చెందిన దొనికెల రాఘవులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన దశదినఖర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా



అధ్యక్షుడు పైడాకుల అశోక్ పాల్గొని మృతుడి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు అలాగే మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ,కార్మిక శాఖ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సీనియర్ నాయకులు కణ తాల నాగేందర్ రావు,సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి,జంపాల చంద్రశేఖర్,సూడి సత్తిరెడ్డి, కట్ల జనార్ధన్ రెడ్డి,బొల్లు కుమార్,జక్కు రణదీప్,కిషన్ తదితరులు పాల్గొన్నారు. .

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ కు సన్మానం

**- సన్మానం చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ గా గెలిచిన బాషబోయిన పోషాలు,పులి నర్సయ్యలను ఆదివారం ములుగులో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ యువకుల క్రీడలకు ప్రోత్సాహకంగా వారికి వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ములుగు నియోజక వర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా,సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సాంబశివ,గ్రామ కమిటీ అధ్యక్షుడు బోయిని సుధాకర్ మండల సీనియర్ నాయకులు మర్రి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర అభివృద్ధితో మంత్రి సీతక్క జన్మ పునీతమైంది

ఏటూర్ నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి :

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు హాజరై తమ మొక్కులను చెల్లించుకుని తమ కోరికలను తీర్చమని తల్లులను వేడుకుంటారు ఈ జాతరకు ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలకు చెందిన వారు ఇక్కడికి వచ్చి మొక్కులను కానుకల రూపంలో కరెన్సీని, డాలర్ల రూపంలో బంగారాన్ని సమర్పించుకుంటారు విదేశీయులు వారినోట కూడా మంత్రి సీతక్క పేరు పలకడం చూస్తున్నాము 84 లక్షల జీవరాశుల్లో ఉత్తమమైనది మానవజన్మ ఈ జన్మను స్వార్ధకత చేసుకుంది



మంత్రి సీతక్క చరిత్ర పుటాల్లో మంత్రి సీతక్క పేరు ఉంటుంది. మేడారం జాతర సందర్భంగా ప్రపంచ ఎల్లలు దాటుతున్న మంత్రి సీతక్క పేరు మేడారం జాతర సమ్మక్క సారక్క తల్లులకు, పగిడిద్దరాజు గోవిందరాజులు నాగులమ్మ జంపన్న దేవత మూర్తుల గద్దెలను నిర్మించి ఆలయ అభివృద్ధికి తోడ్పడినందుకు సీతక్కకు ఆ తల్లుల ఆశీస్సులు గాక భక్తుల ఆశీస్సులు కూడా మెండుగా దక్కుతున్నాయి ఆ తల్లుల పేరుతో పాటు సీతక్క పేరు కూడా మార్మోగానుంది. నిజమైన భక్తురాలు అంటే మంత్రి సీతక్క గారే అంటున్నారు మేడారం భక్తులు

## ఘనంగా భద్రాచలం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

వెంకటాపురం,జనవరి 25 (ప్రజాజ్యోతి):

భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు జన్మదిన వేడుకలను వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి,ఉప సర్పంచ్ సన్నీ,సునీల్,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,పిల్లరిశెట్టి మురళి,దర్రా రవి,గాండెర్ల నాగేశ్వరరావు,గుండమల్ల కిరణ్,వేల్పుల



మనోజ్,మంచాల భూషణం,సమ్మయ్య,మహిళా కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాకీ కార్డుల పేరుతో 6 వార్డ్ లో ఇంటింటి ప్రచారంచేసిన మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి



నర్సంపేట జనవరి 25 (ప్రజా జ్యోతి):

నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ మునిగల వెంకట్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలు 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని రాష్ట్ర ప్రభుత్వం నుండి వరకు బాకీ పడిన పథకాలను అమలు చేసి మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగాలని మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ మునిగల వెంకట్ రెడ్డి అన్నారు. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 6వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉన్న పథకాలను కార్డు రూపంలో ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఇప్పటికీ 25 నెలలు గడిచిన ఏ ఒక్క మహిళకు ఇవ్వలేదని ఇప్పటివరకు 62,500 బాకీ ప్రతి మహిళకు రేవంత్ ప్రభుత్వం బాకీ ఉందని కళ్యాణ లక్ష్మి తో పాటు తుల బంగారం ఇస్తామని చెప్పి ఈ ఒక్క మహిళకు ఇవ్వలేదని, ఆటో కార్మికులకు 12,000 ఈస్తామని మాట తప్పి ప్రతి కార్మికునికి 24000 బాకీ ఉన్నారని, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ నిరుద్యోగ భృతి 25 నెలలకు లక్ష రూపాయలు బాకీ ఉన్నారని విద్యా భరోసా కింద ఐదు లక్షల రూపాయల బాకీ ఫీజు రియంబర్స్మెంట్ కింద విద్యార్థులకు 8000 కోట్లు, ప్రతి విద్యార్థినికి స్కూటీ ఇస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వేనుముద్దల శ్రీధర్ రెడ్డినర్సంపేట బీఆర్?ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి ,వేమా స్వామి, బోలుగొడ్డు కుమార్, వర్గంటి వెంకటేశ్వర్లు, పుట్టపాక సుధాకర్, జెట్టి వెంకటేశ్వర, నర్ర రాజు, లక్క శ్రీకాంత్, రసెల్లి సతీష్, బోలుగొడ్డు అశోక్, అనిల్, కోడారి సాది,జన్ను రాజు,శేష్,గద్దం నవదీప్, దేవరాజ్,రంధీర్,వరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించిన మంత్రి సీతక్క

**- చిలకలగుట్ట,ట్రైబల్ మ్యూజియం సందర్శన- భక్తులకు లోటుపాట్లు లేకుండా చర్యలు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్?, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా చిలకల గుట్ట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు,మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు.అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి,అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..మద్యం సేవించి జంపన్నవాగులోకి వెళ్ళవద్దని భక్తులను సూచించారు.అలాగే మేడారం చేరుకున్న వెంటనే జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం అమ్మవార్ల దర్శనం చేసుకుని వంటా వార్పు నిర్వహించుకోవాలని తెలిపారు.రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే జాతర సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులను ఒంటరిగా ఎక్కడికీ వదిలేయకూడదని స్పష్టం చేశారు.కుటుంబ సభ్యులు అందరూ కలిసే ఉండాలని,ఎవరికైనా దారి తప్పితే వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందిని లేదా ఆ ఏరియాలో అధికారులను సంప్రదించాలని అన్నారు. జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశు ధ్యం,రహదారులు, దర్శన సౌకర్యాలు వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిశాఖలు సమన్వయం తో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రంలో ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కొంగర జగన్ మోహన్**

**ఏటూర్ నాగారం జనవరి 25 ప్రజా జ్యోతి :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బి .సి, మైనవరిటీ మరియు దివ్యనగుల నిరుద్యోగులకు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రం ద్వారా 5 మాసాల పాటు వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్ మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 09.01.2026నుంచి30.01.2026 వరకు ష్ట్రజూ:۶/ంర్బసఎ-ఎఱతీఎశ్రీవ.ఎశీ.ఱఅ/ వెబ్ సైట్ నందు వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవలయును. అర్హులైన వారికి 08.02.2026 (ఆదివారం) న తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే హన్మకొండలో 11.00ూా.వీ నుండి 1.00 ూ.వీ వరకు పరీక్ష నిర్వహించబడుతుంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 20.02.2026 నుంచి 19.07.2026 వరకు ఆర్ టి సి కాలనీ వడ్డేపల్లి, హన్మకొండ నందు గల స్టడీ సర్కిల్ లో తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణ కాలమలో ఉచిత భోజన, వసతితో కూడిన అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు ముందు ఏదేని ప్రభుత్వ సంక్షేమ శాఖ ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు.పూర్తివివరములకుష్ట్రజూ:۶/ంర్బసఎఎఱతీఎశ్రీవ.ఎశీ.ఱఅ/ లో చూడగలరూ.ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అని షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా సంచాలకులు డా.కె.జగన్ మోహన్ తెలిపారూ

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్ గా గారె గణేష్

**రైస్ మిల్లులు యంత్రాలు కాదు రైతుల కష్టాన్ని సంపదగా మార్చే భాండాగారాలు**



**రాయపర్తి జనవరి 25 ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈసీ మెంబరుగా మండల కేంద్రానికి చెందిన గారె గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఓలం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాళ్ళ వెంకటేశ్వర్లు, కోశాధికారి చిలంచర్ల సతీష్ ఈసీ మెంబరుగా ఎన్నికైన గణేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రైస్ మిల్లులు అంటే యంత్రాల సమూహం కాదని రైతన్న కష్టాని ఫలాలుగా మార్చే సంపద బాండాగరాలని తెలిపారు. కర్షకులు కళ్ళల్లో ఆనందం నింపడానికి రైస్ మిల్లర్లుతాపత్రయపడు తుంటారని వ్యాఖ్యానించారు. నాపై నమ్మకంతో జిల్లా ఈసీ మెంబరుగా ఎన్నుకున్న పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ అసోసియేషన్ బరోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి మండల కేంద్రానికి చెందిన పలువురు అతనికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో రథసప్తమి వేడుకలు

**ఆలయాల్లో భక్తుల సందడి భక్తిశ్రద్ధలతో సూర్యారాధన**



**నల్లబెల్లి, జనవరి 25( ప్రజా జ్యోతి):** మండల వ్యాప్తంగా ఆదివారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భానుడి జన్మదినాన్ని పుర స్కరించుకుని భక్తులు వేకువజాము నుంచే శివకేశవ ఆలయాలకు పోటెత్తారు. గ్రామాలన్నీ సూర్యారాధనతో ఆధ్యా త్మిక శోభను సంతరించుకున్నాయి.మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాలనీలో మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. వాకిళ్లలో సూర్య భగవానుడి ఆకారంలో ముగ్గులు వేసి, రంగురంగుల పుష్పాలతో అలంకరించారు. సూర్యరశ్మి సోకేలా ఇంటి ప్రాంగణాల్లో చిక్కుడు కాయలతో రథాలను తయారు చేసి భక్తిని చాటుకున్నారు.మధ్యాహ్నం వేళ మహిళలు సామూహికంగా సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిత్రన్నం, పెరుగన్నం సహా వివిధ రకాల పండ్లను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఒకరికొకరు పసుపు.కుంకుమలు, పండ్లు వాయినంగా ఇచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఈ వేడుకలు భక్తిభావంతో జరిగాయి.

# ములుగు చైర్మెన్ పీఠం బిఆర్ఎస్ పార్టీదే

**- బిఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి**

**- కాంగ్రెస్ మీద ప్రజలకు నమ్మకం పోయింది**

**- జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయడానికి కౌన్సిలర్ ఆశావాహుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల గురించి పార్టీ శ్రేణులకు, అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పార్టీ ఎన్నిక చేసిన అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో విశ్వాసం పోయిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే ఎన్నికల ముఖ్య అజెండాగా ముందుకు పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడి నాగజ్యోతి, సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్,పోమా నాయక్,గంద్రకోట సుధీర్,సకినాల భవాని,ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ తదితరులు ఉన్నారు.

# వరంగల్ జిల్లా కల్చరల్ సెక్రటరీగా పడిదం రాజేందర్



**చెన్నారావుపేట జనవరి 25 (ప్రజా జ్యోతి):** మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కల్చరల్ సెక్రటరీగా పడిదం రాజేందర్ ను రాష్ట్ర సెక్రటరీ మల్లం రాజ్ కుమార్. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిమిళ్ల సారంగం, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గొర్రె రమేష్. హన్మకొండ జిల్లా అధ్యక్షులు గద్దె నర్సయ్య గార్ల చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. రాజేందర్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మాల విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అక్షర జ్ఞాన సమాజానికి పాటుపడతానని చెప్పడం జరిగింది.

# రక్తపురం కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం నూనె పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్

**రాయపర్తి జనవరి 25 ప్రజా జ్యోతిః**
రాయపర్తి మండలం బురనుపెల్లి గ్రామంలోరక్త పురం కొమురయ్య అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కేజీ ల బియ్యం,1 ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయం ను అందించిన వారిలో మాజీ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి పూస మధు లేతకుల రంగారెడ్డి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ గజవెల్లి ప్రసాద్ సంకినేని ఎల్లస్వామి గ్రామ స్థానిక నాయకులు అయిన తాళ్లపెల్లి కుమార్ గొల్లపెల్లి రమేష్ గుంటిపెల్లి కిషన్ ముంజల రవీందర్ జంగిలి



నరేష్ భూక్యా శ్రీను కడుధురి బాబిరెడ్డి దొమ్మటి ఆంజియ్య దొత్తరి మల్లేష్ గొనె శ్రీను తాళ్లపెల్లి రాజు జంగిలి బిక్షపతి భూక్యా రాజేష్ బానోత్ దేవ భూక్యా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా చేర నుంచి "మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్"ను కాపాడండి

**-ఎంబి రికార్డు అయిన పిల్లర్లను కులగొట్టిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-అధికారులను వేడుకున్న కొత్తగూడెం గ్రామ మున్నూరుకాపు సంఘం నాయకులు గ్రామస్తులు**



**సంగెం,జనవరి25(ప్రజాజ్యోతి):**
మండలంలోని కొత్తగూడెం గ్రామనికి చెందిన మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ పిల్లర్లను కులగొట్టి భూమిని అమ్ముకున్న వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు వాసం బిక్షపతి గ్రామస్తులు డిమాండ్ చేశారు.వివరాలలోకి వెళితే..కొత్తగూడెం గ్రామ పంచాయతీ 2009 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో గ్రామ మున్నూరుకాపు పెద్దలు అప్పటి గ్రామ సర్పంచ్ వాసం సురేష్ బాబు గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసం సాంబయ్య కోరిక మేరకు ఎమ్మెల్యేని మెప్పించి మున్నూరుకాపు సంఘ కమ్యూనిటీ హాల్ ను సాంక్షన్ చేయించుకున్నామని తెలిపారు.ఈ కమ్యూనిటీ హాల్ ను సంగెం



గ్రామానికి చెందిన కోదాటి సమ్మయ్య కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తూ పిల్లర్లు లేపి బిల్లులు రాక ఆపివేయడం జరిగింధని అన్నారు.ఈ కమ్యూనిటీ హాల్ వెనుకల అదే గ్రామానికి చెందిన ననుమాస శ్రీనివాస్ భూమి ఉండగా..అదును చూసి శ్రీనివాస్ కుమారుడు శ్రీకాంత్ ఎవరికి తెలియకుండా సిరబొయిన కట్టయ్య కు రూ.రెండు లక్షలకు అమ్ముకున్నాడని మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు.ఇప్పటికైన అధికారులు స్పందించి మున్నూరు కాపు సంఘం కమ్యునిటి హాల్ పై విచారణ చేసి కమ్యూనిటీ హాల్ ను కూల్చివేసిన వ్యక్తి జేసిబి పై తగిన చర్యలు తీసుకొని మా కమ్యూనిటీ హాల్ ను మాకు అప్పగించాలని ఆదివారం రోజున అధికారులను మున్నూరుకాపు సంఘం సభ్యులు గ్రామ ప్రజలు ఎనబోతుల సదయ్య(ఎల్లయ్య),పోశాల గణేష్,వాసంఅఖిల్,సారంగపాని,డీలర్‌సాంబయ్య,అశోక్,రమేష్, ఒర్సునాగరాజు,పాలసారంగం,శంకరయ్య,వాసంమధు,కుమారస్వామి,వాసం నాగేశ్వర్ రావు,సురయ్య,బక్కి రమేష్,తదితరులు వేడుకున్నారు.

# విబిజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని

**. కాంగ్రెస్ మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి**



**తరిగొప్పుల జనవరి 25 ప్రజాజ్యోతి :**
జనగామ జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి లకావత్ ధనవంతి గారి ఆదేశాల మేరకు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌరవ శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి సూచనలతో, తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈరోజు తరిగొప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని పోతారం గ్రామ శాఖ అధ్యక్షులు పులి బాలయ్య అక్కరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జొన్నగొని నరసింహులు తదితర గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు కలిసి విబిజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వికసిత్ భారత్ -- గ్యారెంటీ ఫర్ రోజ్?గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, పాత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని వారు కోరారు. ఈ క్రమంలో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పర్యటించి సంబంధిత సచివాలయాల్లో అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పాత ఉపాధి హామీ పథకంలో మాదిరిగానే ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించడంతో పాటు, కేంద్ర బడ్జెట్ నుంచి 90 శాతం, రాష్ట్ర బడ్జెట్ నుంచి 10 శాతం నిధులు కేటాయించే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేదలు, రైతులు, ఉపాధి కూలీల హక్కులను కాపాడేందుకు భవిష్యత్తులో చేపట్టే ప్రతి ఉద్యమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజి సర్పంచ్ లు వార్డ్ సభ్యులు మండల, గ్రామ స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి పాలాభిషేకం చెయ్యడం కాదు

**నేతకానీ జాతిని 79 సంత్సరాలైనా గుర్తించని కాంగ్రెస్ పార్టీని భూ స్థాపీతం చెయ్యలి**

**దళితరత్న డా,, జాడి రామరాజు నేత**

**కన్నాయిగుడెం, జనవరి 25(ప్రజా జ్యోతి) :**జనవరి 25 ఆదివారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ దళిత రత్న డా,, జాడి రామరాజు నేత మాట్లాడుతూ స్వాతంత్ర భారత దేశంలో 79 సంత్సరాలైనా నేతకాని జాతిని గుర్తించని కాంగ్రెస్ పార్టీని భూస్థాపీతం చెయ్యడం కోసం మాత్రమే నేతకాని మేధావులు ఉద్యోగులు, నిరుద్యోగులు పని చెయ్యాలి కాని, పాలాభిషేకం చెయ్యడం కోసం పని చెయ్యకూడదన్నారు. నేతకాని జాతిని 2019లో జడ్పీటీసీ గా కూడా గుర్తించలేదని, నాటి ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రికి పాలాభిషేకం చెయ్యడం కోసం, ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం, బుట్టాయిగూడెం గ్రామనికి నేతకానీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కూరి రాజమల్లు వచ్చారని అన్నారు. ఎస్కూరి రాజమల్లు, ముడి మాడుగుల శంకర్, దుర్గం నగేష్, జవ్వాజి తిరుపతి, నేతకానీ జాతిని అడ్డుపెట్టుకొని లబ్ది పొందాలని చూడడం మంచిదే కాని, నేతకాని జాతి తెలంగాణ రాష్ట్రములో 18 లక్షల జనాభా ఉన్న జాతిని 79 సంత్సరాల కాలంలో ఏ రోజైన ఎమ్మెల్యే ఎంపీ టికెట్ ఇచ్చిన చరిత్ర ఉండలేదన్నారు. ఇంత మంది నేతకాని జాతిని కులగనన పేరుతో లక్ష జనాభాకు తగ్గించి, నేతకాని జాతినే లేకుండా చెయ్యడం కోసం ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాలాభిషేకం చేసి, నేతకానీ జాతిని కించ పరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతకాని జాతికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చెయ్యడం కోసం ప్రయత్నం చేసిన కాంగ్రెస్ పార్టీ మనకు అవసరం లేదన్నారు. 1982 లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం స్థాపించడం వలన నేతకాని జాతిని గుర్తించి ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు గా గుర్తించారని, నాడు 1987 లో నేతకానీ



# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘనంగా 16 వ జాతీయ ఓటర్ దినోత్సవము

**విద్యార్థులతో ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన తహసిల్దార్**

**రాయపర్తి జనవరి 25 ప్రజా జ్యోతి :**16 వ జాతీయ ఓటర్ దినోత్సవశీ రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము తాసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించి న హక్కు అన్నారు.ఓటు హక్కు అనేది పేద ధనిక కులం మతం ప్రాంతం వర్గం స్త్రీ పురుష అనే బే దము చూడకుండా డాక్టర్ బి ర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించారు. ఈ ఓటు హక్కు ను ప్రతి భారతీయ పౌరుడు నిర్భయంగా నిక్కసుగా ఏ ప్రలోబాలకు లొంగకుండా ఓటు హక్కు ను వినియోగించు కోవాలని కోరారు .ఈ కార్యక్రమం లో రాయపర్తి సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి జి పి ఓ లు బి ఎల్ ఓ లు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాలుగోన్నారు.




# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు

హనుమకొండజిల్లాప్రతినిధి,జనవరి25,((ప్రజా జ్యోతి):హనుమకొండకు చెందిన ప్రముఖ వైద్యులు మధుకర్ రెడ్డి--శాలిని దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుక అంబాలా పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# శ్రీ మేడారం మహా జాతర కోసం కేంద్ర ప్రభుత్వం తాజాగా 3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల

**-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 25(ప్రజా జ్యోతి):** నర్సంపేట భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ సర్కిల్ లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులుఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర పర్యాటక గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా రూ. 3.70 కోట్లను 2026 జనవరి 23న విడుదల చేశాయి.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్,చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులను జాతరలో భక్తులకు అవసరమైన కనీస వసతులు,తాత్కాలిక ఏర్పాట్లు పారిశుధ్య పనుల కోసం వినియోగించనున్నారు.కేంద్ర పర్యాటక శాఖ ఇప్పటికే 'గిరిజన సర్క్యూట్' పథకం కింద మేడారం దాని పరిసర ప్రాంతాల(ములుగు,లక్నవరం, బొగత జలపాతం మొదలైనవి) అభివృద్ధికి సుమారు రూ. 80 కోట్లు వెచ్చించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో..కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు కూనమల్ల పృధ్విరాజ్,కుంభం కోమల్ రెడ్డి,బాల్నే జగన్, పంజాల శ్రీరామ్,జూలూరి మనీష్ గౌడ్,దుగ్యాల సమ్మయ్య,మాజీ కౌన్సిలర్ వీరన్న,మల్యాల సాంబమూర్తి, భాషబోయిన రాజు,యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, తాళ్ల పెల్లి రాము, మహిళా మోర్చా నాయకురాలు మార్గ సంధ్యారాణి, ప్రత్యక్ష సింగ్,ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కందగట్ల నాగరాజు, వరంగంటి రాజ్ కుమర్, బట్టు మదన్,గంధం రాజు,ముత్యాల శ్రీనివాస్,మాస్ శివ, బానోతు రాజేందర్, దొంతరబోయిన రమేష్, చిలువేరి అన్వేష్,సామల ప్రవీణ్ కుమార్, పురాని దేవేందర్,పురాని రాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మనిషి ప్రజల కోసమే నిరంతరం పనిచేసే గొప్ప మహనీయులు

**-డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 25 (ప్రజా జ్యోతి):** నర్సంపేట భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ మన్ కీ బాత్ ఇంచార్జ్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో సరోజినీ దేవి రోడ్డులోని బూత్ 167 లో ప్రధాని నరేంద్ర మోడీ మనసులోని మాట 130 ఎపిసోడ్ ను పట్టణ బిజెపి నాయకులతో వీక్షించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేంద్ర మోడీ తన మాటలను వివరించిన డాక్టర్ గోగుల ప్రతాప్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 130వ ఎపిసోడ్ ద్వారా 2026 జనవరి 25న దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు అన్నారు.ఈ ఎపిసోడ్ లోని ముఖ్యాంశాలు దేశ ప్రజలకు వివరించారు:గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు: జనవరి 26న జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల గురించి ప్రస్తావిస్తూ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ ఓటర్ల దినోత్సవం: 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఇది ప్రజాస్వామ్యంలో కీలకమైన మైలురాయి అని పేర్కొన్నారు.నాణ్యతకు ప్రాధాన్యం (క్వాలిటీ ఫస్ట్): భారతీయ ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యతతో ఉండాలని, "జీరో డిఫెక్ట్" మంత్రాన్ని పాటించాలని పిలుపునిచ్చారు.స్టార్టప్ ఎకోసిస్టమ్: భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ హబ్?గా ఎదిగిందని, స్పేస్, సెమీకండక్టర్స్ వంటి వినూత్న రంగాల్లో యువత రాణిస్తున్నారని ప్రశంసించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం: హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అక్కడి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో....సీనియర్ నాయకులు కూనమల్ల పృధ్విరాజ్, కుంభం కోమల్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్,మల్యాల సాంబమూర్తి,ఎక్స్ ఎంపీటీసీ భాషబోయిన రాజు,యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, తాళ్ల పెల్లి రాము, మహిళా మోర్చా నాయకురాలు మార్గ సంధ్యారాణి, ప్రత్యక్ష సింగ్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, వరంగంటి రాజ్ కుమర్, బట్టు మదన్,గంధం రాజు,ముత్యాల శ్రీనివాస్,మాస్ శివ, బానోతు రాజేందర్, దొంతరబోయిన రమేష్, చిలువేరి అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, పురాని దేవేందర్, పురాని రాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి 25 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలం కొలనుపెల్లి గ్రామంలో ఆదివారంపనికర నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్' సహాయం చేసితాటికాయల సమ్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారికీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2000 రూపాయలుఆర్థిక సహాయం చేసినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి గ్రామ స్థానిక నాయకులు వంగల నరసయ్య తోట నరసింగము చిట్యాల వెంకన్న తోట యోగానందం పనికర విజయ్ మాచర్ల శ్రీను సత్తూరి వెంకన్న పల్లె శ్రీను మిట్టపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ముమ్మరంగా వివిధ అభివృద్ధి పనులు

**-80 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు**

**-మీడియా సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట,జనవరి 25 (ప్రజా జ్యోతి):** నర్సంపేట నియోజకవర్గంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నేడు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మేము చేస్తున్న అభివృద్ధి పనులు వారే తెచ్చామని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారని,సాధారణ ఎలక్షన్ లకు పది రోజులు ముందు జీవో తెచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే తగిన గుణపాఠం ప్రజలు చెప్పారని, అయినా వారికి బుద్ధి రాలేదని అన్నారు .పట్టణంలో 80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.నియోజకవర్గంలో 3500 ఇండ్లు వివిధ దశలల్లో ఉన్నాయని,వారి హయాంలో 10 సంవత్సరాల్లో ఒక్క ఇల్లు ఐనా కట్టించారా అని అన్నారు. నూతన రేషన్ కార్డులు కూడా మంజూరు ఇచ్చామని,గత ప్రభుత్వంలో కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు .గత ప్రభుత్వంలో ప్రతీ నెల జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీసుకు వచ్చారని,అయిన కూడా నేడు ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ క్రీడా పోటీలకు 10వేల రూపాయల విరాళం అందించిన శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి జనవరి 25 ప్రజా జ్యోతి:** ఘనతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోజిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లో ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానం కొరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషితో మండల తహసిల్దార్ కార్యాలయ భవనానికి 3.25 కోట్లు మంజూరు

### హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మండల ప్రజలు



**ఎల్కతుర్తి జనవరి 25 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3.25 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక కృషి,చొరవ ఫలితంగా సాధ్యమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి కార్యాలయం మరియు రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసి నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. భూ సేవల కమిషనర్ జిల్లా కలెక్టర్ హన్మకొండ నివేదికల ఆధారంగా ఈ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి మంజూరు చేయబడినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంతో ఈ నూతన భవన నిర్మాణం చేపట్టనున్నారు. ఇది పూర్తయితే ఎల్కతుర్తి మండల ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గరగా చేరాలనే ఉద్దేశంతో ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాము. ఎల్కతుర్తి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ కమిటీ ప్రమాణ స్వీకారం

### జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు



**ఆత్మకూరు, జనవరి 25 (ప్రజాజ్యోతి):** అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ గా వంచ రంగారెడ్డి, మరియు డైరెక్టర్లు, అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. జాతర పాలకవర్గం మరియు అధికారులు సమన్వయంతో జాతరని విజయవంతం చేయాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. భక్తుల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జాతర ప్రాధాన్యత పెంచేలా కృషి చేద్దామని, మనందరి బాధ్యత అని అన్నారు. పాలకవర్గ సభ్యులు సేవకుల పనిచేయాలని, ప్రతి ఒక్కరు టీం వర్క్ చేద్దామని అన్నారు.

# 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం



**పరకాల, జనవరి 25, (ప్రజా జ్యోతి):** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. కన్నం నారాయణ , రెవెన్యూ డివిజన్ అధికారి పరకాల ద ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జాతీయ ఓటర్ల దినోత్సవం ముఖ్య భావన “మై ఇండియా – మై ఓట్” అని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించబడిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఓటు వినియోగం ద్వారా దేశ అభివృద్ధి, సామాజిక మార్పు సాధ్యమవుతుందని యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ టీ. విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఆమె అసిస్టెంట్ ఎలక్టోరల్ ఆఫీసర్?గా వ్యవహరించారు. అనంతరం 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. అలాగే నిరంతరం ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ (ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్), భద్రయ్య (ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్), రాంబాబు (ఎలక్షన్ ఆపరేటర్), ఆర్?డీఓ కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, బూత్ లెవల్ ఆఫీసర్లు మరియు పరకాల పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓటర్ల దినోత్సవర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 25, (ప్రజా జ్యోతి):** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజు హనుమకొండ అదాలత్ సెంటర్ నుంచి ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీలో ఎమ్మెల్యే తో పాటుగా కు డా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ,రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే పునాది అని అన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఎన్నికల్లో పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేయడం హక్కుతో పాటు బాధ్యత కూడా అని స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ

### కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పొన్నం అనూప్



**ఎల్కతుర్తి జనవరి 25 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ వారి తండ్రి అంబాల రాజమౌళి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పొన్నం అనూప్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి మృతుని పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూలైన్లు పూర్తి కాకపోవడం తో భక్తుల్లో ఆందోళన

**- కొనసాగుతునే ఉన్న విద్యుత్ పనులు - మంత్రుల డెడ్ లైన్ కు విలువ లేదా**

**- రెండు రోజులే సమయం.. పనులు పూర్తయ్యేనా**





**మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆదివాసీ జాతరగా పేరుగాంచిన మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ మహా జాతర అభివృద్ధి పనుల్లో తీవ్ర అలసత్వం స్పష్టంగా కనిపిస్తోందని భక్తులు,స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.28 నుండి 31 వరకు జరగనున్న మేడారం మహాజాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 251 కోట్లకు పైగా నిధులు వెచ్చించినప్పటికీ, క్షేత్రస్థాయిలో కీలక పనులు ఇంకా పూర్తికాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే మహాజాతరకు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాల్సిన సమయంలో పనులు ఇంకా కొనసాగుతుండటం భక్తుల్లో అసంతృప్తిని పెంచుతోంది. ముఖ్యంగా క్యూలైన్లు, విద్యుత్ పునరుద్ధరణ పనులు ఆలస్యం కావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.పూర్తికాని క్యూలైన్ నిర్మాణం మేడారం మహాజాతర సమయంలో భక్తులను క్రమబద్ధంగా దర్శనానికి అనుమతించేలా ఏర్పాటు చేస్తున్న క్యూలైన్ల నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడం ప్రధాన సమస్యగా మారింది. మేడారం ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా మాస్టర్ ప్లాన్ అమలు చేసి కేవలం 3 నెలల్లో ఆలయ ప్రాంగణాలను నిర్మించిన అధికారులు,అత్యంత కీలకమైన క్యూలైన్ పనులు మాత్రం నత్తనడకన కొనసాగించడం విడ్డూరంగా ఉందని విమర్శిస్తున్నారు. ఒకవైపు అమ్మవార్ల దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా, మరోవైపు భారీ యంత్రాలతో క్యూలైన్ పనులుకొనసాగడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. దర్శనానికి వెళ్లే సమయంలో పనులకారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మేడారం పరిసర ప్రాంతాల్లో విద్యుత్కు సంబంధించిన పనులు కూడా ఇంకా పూర్తి కాకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. అక్కడక్కడ విద్యుత్ స్తంభాల ఏర్పాటు,వైర్లు చుట్టే పనులు కొనసాగుతున్నాయి. భక్తులు అడ్డంకులకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ పనులు మరింత ప్రమాదకరంగా మారే అవకాశముందని భక్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ పనులు పూర్తి కాకపోతే జాతర సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయం కలగడమే కాకుండా, ప్రమాదాలకు కూడా అవకాశం ఉంటుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. జాతరకు కనీసం పది రోజుల ముందుగానే అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేయాలని మంత్రులు స్వయంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ,ఆ ఆదేశాలు క్షేత్ర స్థాయిలో అమలవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇప్పటికీ పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికులు,భక్తులు పదేపదే సమస్యలు ప్రస్తావిస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది.మేడారం మహాజాతరకు సుమారు 3 కోట్ల మంది భక్తులు తరలి వచ్చేఅవకాశం ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా పనులను వేగవంతం చేసి పూర్తిచేయకపోతే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.జాతరకు ఇంకా రెండురోజులే మిగిలి ఉండటంతో ప్రభుత్వం,ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్, అధికారులపై ఉందని భక్తులు అంటున్నారు.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**ఓటు ఎంతో పవిత్రమైంది -గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి**

**మండల కేంద్రంలో ఓటు అవగాహన ర్యాలీ**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 25:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైందని, అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు.ఆదివారం గణపురం మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయగలరని ఆయన తెలిపారు. యువత తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకొని ప్రతి ఎన్నికలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్ ఓటర్లను శాలువాలతో సత్కరించారు. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఆర్ ఐ చెక్క దేవేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ స్వామి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 25** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన 16వ జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయగలరని పేర్కొన్నారు. యువత ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకొని ప్రతి ఎన్నికలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ సందర్భంగా కొత్తగా నమోదైన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు, సీనియర్ సిటీజన్ ఓటరులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన బిఎల్ఓ, సూపర్ వైజర్లు చేంజ్, ఆపరేటర్లుకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఓటరు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అనంతరం ఓటు హక్కు నమోదు, వినియోగంపై ప్రతిజ్ఞ చేపించారు. తదుపరి విద్యార్థులచే ఓటు హక్కు అవగహనపై సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి రైతు జత ఎడ్లు మృతి

**చెన్నారావుపేట జనవరి 25 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు చెరువులో పడి జత ఎడ్లు మృతి చెందడం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగాపురం గ్రామానికి చెందిన రైతు అమిరెడ్డి జనయ్యకు చెందిన జత ఎడ్లు గ్రామ శివారులోని ముత్యాలమ్మ కుంట చెరువు సమీపంలో ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాయి. చెరువు లోతు ఎక్కువగా ఉండి అధికంగా నీరు ఉండటంతో అవి బయటకు రాలేక ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాయి. యాసంగి సాగు పనుల సీజన్?లో చేతికంది వచ్చిన జత ఎడ్లు మృత్యువాత పడటంతో బాధితుడు జనయ్య కన్నీరుమున్నీరవుతున్నాడు. తన జీవనాధారమైన సుమారు రెండు లక్షల రూపాయల విలువైన ఎడ్లు మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ప్రభుత్వం స్పందించి తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.



# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన గండ్ర జ్యోతి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 25.**
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో, బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మంజూరు చేయించి, శంకుస్థాపన చేసిన హెల్త్ ఉ వెల్నెస్ సెంటర్ పనులు పూర్తి అయిన అనంతరం, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో వేసిన శంకుస్థాపన,శిలాఫలకాలను ధ్వంసం చేసిన తీరును తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం రోజున గండ్ర జ్యోతి , మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులుసంఘటన స్థలాన్ని సందర్శించి నారు.ఈ సందర్భంగా గండ్ర జ్యోతిమాట్లాడుతూ,ఇవాళ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి పనిచేసే తెలివి లేదు, పనిచేసే ఆలోచన లేదు, ప్రజల కోసం ముందుచూపుతో పని చేసే అవగాహన అసలు లేదు. అటువంటి ప్రభుత్వమే ఈ రోజు రాష్ట్రాన్ని నడుపుతోందని విమర్శించారు.ఎన్నికల్లో గెలిచిన ముఖ్యమంత్రి గారు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అంటూ మాట్లాడటం వారి కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. అదే విధంగా ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే గారు కూడా అదే బాటలో నడుస్తున్నారని మండిపడ్డారు. ఎందుకంటే ఇద్దరూ గురు--శిష్యుల్లా ఒకే ఆలోచనతో, గతంలో జరిగిన అభివృద్ధిని తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పేగులు తీస్తాం, తొండలు జొరగొడతాం అంటూ మాట్లాడటం ఎంత నీచమైన ఆలోచనో ప్రజలే అర్థం చేసుకుంటున్నారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు



నియోజకవర్గంలో ముందుచూపుతో, ప్రజల అవసరాలు గుర్తించి చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాలను ఈ కాంగ్రెస్ ఎమ్మెల్యే తొలగించి, ఈరోజు మేమే చేశాం అంటూ కొత్త శిలాఫలకాలు వేయడం ఎంత దుర్మార్గమైన చర్యో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ చర్యలను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, ఇంత నీచాతి నీచమైన చర్యలు ప్రజాస్వామ్యంలో ఎప్పుడూ, ఎక్కడా చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే విధంగా అంబేద్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న, 15 సంవత్సరాల క్రితం రమణారెడ్డి గారు తీసుకొచ్చిన జూనియర్ కాలేజీలో, ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కాలేజ్ గోడకు శిలాఫలకం వేయడం కూడా హేయమైన చర్యగా పరిగణించారు.అధికారులు, పోలీసులను అడ్డంపెట్టుకుని నేటి ప్రభుత్వం రాజ్యమేలుతోందని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు గుర్తుంచుకోవాలి ఇబ్బంది పెట్టడం, అభివృద్ధిని చెరిపేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

# ఆర్ఎంపి డాక్టర్ నాగరాజు గౌడ్‌కు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ జాతీయ పురస్కారం

**చెన్నారావుపేట జనవరి 25 (ప్రజా జ్యోతి) :**
గ్రామీణ ప్రాంతాల్లో విశేష వైద్య సేవలు అందిస్తున్న వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ గంధం నాగరాజు గౌడ్?కు ప్రతిష్ఠాత్మక స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ జాతీయ పురస్కారం లభించింది.ఆదివారం వరంగల్‌లో తెలుగు వెలుగు సాహితీ జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రముఖ హాస్య నటుడు సదానందం చేతుల మీదుగా నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు.గత తొమ్మిది ఏళ్లుగా తన తండ్రి గంధం వీరభద్రయ్య ఆశయ సాధనలో భాగంగా నాగరాజు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.కోనాపురంతో పాటు చుట్టుపక్కల ఉన్న గిరిజన తండాల్లో నిత్యం సేవలు అందిస్తున్నారు.మారుమూల ప్రాంతాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సహాయం అందిస్తున్నారు.ఈ సందర్భంగా నాగరాజు గౌడ్



మాట్లాడుతూ...తన సేవలను గుర్తించి అవార్డు అందించిన నిర్వాహకులకు, అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. నాగరాజుకు జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల కోనాపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 25 ( ప్రజాజ్యోతి) :.**
ఎన్నికల శిక్షణ, సామర్థ్య పెంపు విభాగంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ రవీంద్రభారతిలో ఆదివారం గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం ప్రకటించారు. ఇందులో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ 'శిక్షణ, సామర్థ్య పెంపు' విభాగంలో ఈ అవార్డును దక్కించుకున్నారు. ఆదివారము ఉదయం 11 గంటలకు హైదరాబాద్?లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ పురస్కారాన్ని



అందుకున్నారు. జనగామ జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల జిల్లా అధికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీ అధికారుల ఇష్టారాజ్యం

**- రిపోర్టర్లకు ప్రభుత్వం ఇచ్చిన బస్సు పాసులు చెల్లవట**

**- మేడారం జాతర సందర్భంగా అమల్లోకి వచ్చిందట**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఆసియా ఖండంలో అతిపెద్ద గిరిజన జాతరకు దేశ నలుమూలల నుండి అనేక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. జాతరకు వచ్చే భక్తులను కవరేజ్ కొరకు జిల్లాలో ఉన్న రిపోర్టర్లు జాతరకు ఆర్టీసీ బస్సులో వచ్చి పోతుంటారు. కానీ మేడారం సందర్భంగా ఆర్టీసీ అధికారుల ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది.ఈ సందర్భంగా ప్రభుత్వం ఆర్టీసీ అధికారులు ఇచ్చిన జర్నలిస్ట్ పాసులు చెల్లవని నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ శ్రీకాంత్ దుర్భాషలు ఆడుతూ టికెట్ తీసుకోవాలని చిందులు వేశారు.ఆ బస్సు నెంబర్ టిఎస్ 080 జడ్ 0110 గల బస్సులో పస్ర నుండిమేడారం కవరేజ్ కొరకు ఓ జర్నలిస్టు ఆ బస్సు ఎక్కాడు. కవరేజ్ కోసం పోతున్న జర్నలిస్టు ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్ట్ పాస్ చూపించగా తిరస్కరించి బస్సు పాస్ చెల్లదని మేడారం జాతర సందర్భంగా రూల్స్ మారినట్లు ఆర్టీసీఅధికారులు చెప్పారని అన్నారు.పసర నుండి మేడారం వరకు వంద రూపాయలు టికెట్ రిపోర్టర్ దగ్గర తీసుకోవడం జరిగింది.ప్రభుత్వం ఇచ్చిన బస్ పాసులు ఎందుకు చెల్లవని ఏ జీఓ ప్రకారం మేడారం జాతరకు చెల్లవని అన్నప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. వరంగల్ ఆర్ఎంకు ఫోన్ చేయగా సమాధానం ఇవ్వలేదని జర్నలిస్ట్ అన్నారు.ఈ విధంగా ప్రవర్తించిన ఆర్టీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క, అదేవిధంగా రిపోర్టర్ల యూనియన్ నుండి ప్రతి ఒక్కరు స్పందించి ఆర్టీసీ అధికారులపై సంబంధిత అధికారులు చర్యలుతీసుకోవాలని రిపోర్టర్లు డిమాండ్ చేస్తున్నారు.

# ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి పునాది సర్పంచ్ ననుమాస కర్ణాకర్



**చెన్నారావుపేట జనవరి 25 (ప్రజా జ్యోతి) :**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రజల చేతిలో ఒక శక్తివంతమైన వజ్రాయుధమని పాత ముగ్దుంపురం సర్పంచ్ ననుమాస కర్ణాకర్ అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, బాధ్యతయుతంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కోరారు. యువత చైతన్యవంతంగా వ్యవహరించినప్పుడే దేశ భవిష్యత్తు మారుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అలవాల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు, కుల పెద్దమనిషి మేకల స్వామి,అలాగే యువకులు మాదాసి రమేష్, షేక్ వలి, పాషా, ఖాలే, షేక్ హుస్సేన్, పంచాయతీ సిబ్బంది కారోబార్ కల్వచర్ల సాంబయ్య, ఐలమల్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలిసర్పంచ్ భూక్య బుజ్జి సురేష్

**చెన్నారావుపేట జనవరి 25 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కార్యకర్తలు మహిళ సంఘ సభ్యులు ప్రజలు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారం పిచ్చి మొక్కలను తొలగించారు..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ లు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.. చెత్త పేపర్లు కాగితాలను చెత్తబుట్టలో వేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.. రోడ్ల పైన చిత్తు కాగితాలు వేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు పులిశేరు రాజేందర్ గ్రామ ఉప సర్పంచ్ కక్కేర్ల రజిత శ్రీను మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుడ్యా వెంకన్న గ్రామ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిలుక రామక్క సీనియర్ నాయకులు బోనగిరి



సారయ్య బాధవత్ పెద్ద వీరు వీరు నాయక్ భద్రు రాంసింగ్ చందర్ వీరు వస్రాం వీరు బీమా మల్లు కిశోర్ సేవియా వార్డు సభ్యులు ఒంటరి రాజు తూటి రాణి శ్రీను శ్రీకాంత్ స్వరూప వీరు సురేష్ నవీన్ పద్మ భీమ యాదమ్మ స్వామి యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ కయాజ్ తేజవత్ శివ ఒంటరి అశోక్ శ్రీకాంత్ రాజు రమేష్ రవీందర్ రంజిత్ సీఏ పడిదం మహేందర్ ఇస్లావత్ జ్యోతి గ్రామ పంచాయతీ సిబ్బంది కరెడ్ల రాజు మేడి ఎల్లా గౌడ్ బోనగిరి కొమ్మాలు బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో టి .ఆర్. పి తరపున పోటీ చేస్తాం

**టి.ఆర్.పి. జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి జనవరి 25.**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు గాను తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) తరపున పూర్తి స్థాయిలో పోటీ చేస్తామని భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ... గత పాలకులైన టిఆర్ఎస్ మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు. ఎన్నికలు సమీపించగానే ప్రజలను మభ్యపెట్టేందుకు మళ్లీ దొంగ హామీలతో ముందుకు వస్తున్నారని విమర్శించారు. కావున ప్రజలు కాంగ్రెస్ గానీ, టిఆర్ఎస్ గానీ ఈ రెండు పార్టీలను నమ్మవద్దని పిలుపునిచ్చారు.భూపాలపల్లిలో మెజారిటీగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు టిఆర్పి పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని, తీన్మార్ మల్లన్న నాయకత్వంలోనే భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. సామాన్యుడు కూడా కౌన్సిలర్?గా పోటీ చేయగలిగే విధంగా టిఆర్పి పార్టీ అవకాశం కల్పిస్తుందని అన్నారు.ఇకపై ఆశావాహులు కాంగ్రెస్, టిఆర్ఎస్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, బీసీల, ఎస్సీల, ఎస్టీల, మైనారిటీల హక్కుల కోసం ఏర్పడిన టిఆర్పి పార్టీ మీ అందరినీ ఆహ్వానిస్తోందని తెలిపారు. భూపాలపల్లి



మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పార్టీ మేనిఫెస్టో రూపొందించబడుతుందని స్పష్టం చేశారు.ప్రస్తుతం భూపాలపల్లి మున్సిపాలిటీ దయనీయ స్థితిలో ఉందని, మళ్లీ పాత పాలకుల చేతికి అధికారాన్ని అప్పగిస్తే అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని హెచ్చరించారు. కావున విజ్ఞులైన ప్రజలు టిఆర్పి పార్టీని ఆదరించాలని, ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నేరుగా తనను సంప్రదించాలని రవి పటేల్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, జిల్లా నాయకులు రోడ్డ శ్రీనివాస్, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు మామిండ్ల మధుకర్ గౌడ్, జిల్లా నాయకుడు మామిడి శ్రీకాంత్, మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బోనగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు

**- రామప్పలో దుకాణదారులకు ఎస్సై కౌన్సిలింగ్ - 320 పోలీసు సిబ్బందితో రామప్పలో భారీ భద్రత**
**- వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**

**వెంకటాపూర్ ములుగు జనవరి 25(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పలో చిరు దుకాణదారులు రామప్ప దేవాలయానికి దర్శించుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యానికి గురి చేయద్దని ఎస్సై చల్ల రాజు కోరారు. ఆదివారం రామప్ప దేవాలయం వద్ద ఉన్న దుకాణదారులతో మాట్లాడుతూ..రోడ్డుమీద ఇరువైపులా ఆటో రిక్షాలు, తోపుడుబండ్ల ద్వారా దుకాణాలు ఏర్పాటు చేసుకుని భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వాటిని తొలగించారు.మళ్లీ పునరావృతం అయితే కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.మేడారం జాతర సందర్భంగా రామప్ప దేవాలయానికి లక్షల మంది భక్తులు




వస్తారని, అలాగే గుర్రంపేట జాతర కోసం 320 మంది పోలీసు సిబ్బందితో పాటు ఒక డిఎస్పీ,నలుగురు సిఐలు,12 మంది ఎస్సైలతో భారీ భద్రత ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం నుండి పోలీస్ సిబ్బంది విధులలో పాల్గొంటారని అన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా రామప్ప చెరువు కట్ట మీదికి అనుమతి లేదని ఎస్సై చల్ల రాజు తెలిపారు.

## స్నేహితుడికి చేయూతగా పూర్వ విద్యార్థులు



**లింగాల గణపురం,జనవరి, 25(ప్రజాజ్యోతి):**
జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నవాబుపేట గ్రామంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుడు జహంగీర్ చిన్న కూతురు ఇటీవలే అనారోగ్యంతో తో బాధపడుతుండగా తనతోపాటు పదవ తరగతి వరకూ (1998-1999) కలిసి చదువుకున్న విద్యార్థులు విషయం తెలుసుకొని మేము ఉన్నామంటూ భరోసా ఇచ్చి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చేయూతగా 32.000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆర్థికంగానే కాకుండా ఎలాంటి సమస్య వచ్చిన స్నేహితుడి కోసం ముందు ఉంటామని అన్నారు..

## మేడారం అమ్మవార్లను దర్శించుకున్న సిపి దంపతులు



**మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు సిపి దంపతులను సత్కరించి మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల పసుపు,కుంకుమ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ ములుగు ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులతో మేడారం జాతర - 2026 బందోబస్తు ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.ర

## ఓటరు ప్రతిజ్ఞ చేయించిన జి.పి.ఓ బండి శ్రీనివాస్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 25.** ఆదివారం రోజున



ఓటరు దినోత్సవం పురస్కరించుకుని భూపాలపల్లి లోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయములో జంగేడు జిపిఓగా పనిచేస్తున్న బండి శ్రీనివాస్ బాలికలచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బాలికలనుద్దేశించి మాట్లాడుతూ ఓటు అనేది ఒక శక్తివంతమైన సాధనం మరియు సార్వత్రిక వయోజన ఓటు హక్కు ప్రక్రియ ద్వారా తన ఎంపికను వినియోగించుకోవడం ద్వారా దేశంలో పాలన ప్రక్రియలో పాల్గొనడానికి ఒక పౌరుడికి ఉన్న అమూల్యమైన హక్కు ఓటుహక్కు అని, ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత,బాధ్యతాయుతంగా ఓటు వేయాలని, ప్రలోభాలకు లోనుకాకుండా నైతిక ఓటింగ్?ను ప్రోత్సహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరీ, పాఠశాల సిబ్బంది మరియు బి ఎల్ ఓ అనూష పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టంపై కేంద్రం కక్ష పేదల పొట్ట కొట్టడమే బిజెపి లక్ష్యం

**యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కుమార్**



**ఎల్కతుర్తి జనవరి 25 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గాంధీ పేరుతో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని చెరిపేయాలని ప్రయత్నం చేస్తుందని ఎర్రోళ్ల చైతన్య మండల కేంద్రంలో మాట్లాడుతూ, వి బి జి రామ్ జి, చట్టంతో కూలీలకు కష్టాలు తప్పవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేదల సంక్షేమం కోసం యూపీఏ ప్రభుత్వం 2005 లో రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కక్ష ఘటిస్తుందని చైతన్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గత యూపీఏ సర్కార్ గ్రామీణ నిరుపేదల సంక్షేమం కోసం పగడ్బందీగా ఉపాధి హామీ చట్టం అమలు చేసిందని పేర్కొన్నారు. గాంధీ పేరును చెరిపేయాలని కుట్రతో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు దానిని రద్దు చేసిందని విమర్శించారు. ఎం జి నరిగా పథకం గ్రామీణ జీవనోపాధి భద్రతకు మూల స్తంభం గా ఉందని అభివర్ణించారు. ఈ పథకంలో ఏటా దేశవ్యాప్తంగా 5 కోట్ల కుటుంబాల ఉపాధి పొందుతాయని గుర్తు చేశారు. దీనివల్ల గ్రామాల్లో వలసలను తగ్గించడంతోపాటు పేదలు బలహీన వర్గాల జీవన ప్రయాణాలు పెంచే వెసులుబాటు కలిగిందని తెలిపారు. గతంలో ఈ పథకం కింద నిధులను కేంద్రమే భరించిందని, కానీ కొత్త చట్టం ద్వారా 40 శాతం బడ్జెట్ కోతపెట్టి రాష్ట్రాల మీద భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీల హక్కులను తీసేశారని ఆరోపించారు. వి ,బి జి, రామ్ జి చట్టం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ చట్టం వల్ల కేంద్రం నోటిఫై చేసే బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందని తెలిపారు. గతంలో ఏ గ్రామంలోనైనా పని కోరే వీలు ఉండేదని ప్రస్తుతం చట్టం వల్ల కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీలలో మాత్రమే పనిచేయవలసి ఉంటుందని అన్నారు. గతంలో ఏడాది పొడవున పని కల్పించే వారికి ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారని తెలిపారు. దీనివల్ల కూలీలకు పనులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పనులు గ్రామసభలో నిర్ణయించగా ప్రస్తుతం ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని వివరించారు పాత చట్టంలో గ్రామసభలు పంచాయతీలు ఉపాధి పనుల కోసం ఖర్చులను నిర్ణయిస్తే ఇకపై పనులను నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందని చెప్పారు. గతంలో పనులు గ్రామ ఆస్తులుగా ఉండగా లేడు కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయని వారు దీయబట్టారు దీనివల్ల కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించే కూలీలను దోపిడీకి గురి చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కొత్త చట్టముతో మహిళల ఉపాధి అవకాశాలు తగ్గడం దళిత ఆదివాసి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని వెల్లడించారు. కొత్త చట్టం వల్ల పంచాయతీలు కేవలం నిర్ణయాలు అమలుపరిచే సంస్థలుగా మారి స్థానిక పనులపై నిర్ణయాధికారులను కోల్పోతాయన్నారు. విబి, జి రామ్ జి, చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని చైతన్య డిమాండ్ చేశారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**



**ఎల్లారెడ్డిపేట జనవరి 25 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ప్రవేశపెట్టి అమలు చేసిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టం పునర్దరించాలని, వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఎల్లారెపేట మండలం గుండారం రాచర్ల గొల్లపల్లి గ్రామాలలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాలు నిర్వహించారు,రాచర్ల గొల్లపల్లి మార్కండేయ టెంపుల్ ఎదుట ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశానికి చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలు నిరుద్యోగులు నిరుపేదలు ఇతరదేశాలకు వలసలు పోకుండా నిరోధించడానికి స్థానికంగా ఉండి 100 రోజుల పని కల్పించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ఏక్కడబడితే అక్కడ ఆడుతూపాడుతూ రెండు మూడు గంటలు పని చేసుకొనేవారమని వారానికోసారి డబ్బులు వచ్చేవని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి ప్రస్తుతం పేరు మార్చడమే కాకుండా ఈ పథకాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నం చేస్తుందని పని విధానాలను మార్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు పేద ప్రజలకు నిరుద్యోగులకు పని లభించకుండ చేసిందన్నారు, కాంట్రాక్టర్ లకు లాభం చేసేందుకే వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తెచ్చిపెట్టిందని తీవ్రంగా విమర్శించారు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గురించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సాహెబ్ , కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి ,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి లు ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్, కొమిరెడ్డి శెట్టి తిరుపతి, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, గుర్రపు రాములు, సర్పంచులు సిర్రం నాగరాజు యాదవ్ , బాపురెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్ గుప్తా,మాదాస్ బాబు నాయకులు గోగూరి శ్రీనివాస్ రెడ్డి, పందిళ్ళ నారా గౌడు, గుర్రాల రాజిరెడ్డి, పందిర్ల సుదాకర్ గౌడ్, గంట బుచ్చాగౌడ్ , వంగ శ్రీకాంత్ రెడ్డి, సాయి ప్రేమ్, షకీల్ , భూంరెడ్డి , లక్ష్మణ్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లాగౌడ్ , బాల్ చందర్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు, సమావేశానికి వచ్చిన ఉపాధి హామీ కూలీలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు.

# పూర్ణ చారి ఇంటింటి ప్రచారం



**పరకాల, జనవరి 25, (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం రోజు పరకాల మున్సిపాలిటీలోని 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన తొమ్మిదవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి, బూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజు, బిక్షపతి, రాజయ్య, రవి,అనిల్, మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల, జనవరి 25, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్?ను పరకాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డిలర్స్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆదివారం పరకాల అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్ నందు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని, రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, ప్రభుత్వానికి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు ప్రకాష్, మల్లారెడ్డి, దయాకర్, కుమారస్వామి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# డంపు యార్డు ను పరిశీలించిన కమీషనర్

**కరీంనగర్ టౌన్, జనవరి 25( ప్రజాజ్యోతి):** డంపుయార్డు లో ఏళ్ళ తరబడి పేరుకు పోయిన లెగసీ వేస్టును ఫ్రెష్ వేస్టును సైతం పూర్తి స్థాయిలో ప్రక్షాళ చేసేలా నగరపాలక సంస్థ చర్యలు తీస్కుంటుందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం లో భాగంగా ఆదివారం రోజు బైపాస్ రోడ్డులో గల డంపుయార్డును కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. బయోమైనింగ్ ప్రక్రియ ను తనిఖీ చేసి పరిశీలించారు. సంబంధిత ఏజెన్సీ, ఇంజనీరింగ్ అధికారులకు బయోమైనింగ్ విధానం పై పలు సూచనలు చేశారు. ప్రక్రియను వేగవంతంగా కొనసాగించిపూర్తి స్థాయిలో చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరు నెలల్లో పేరుకు పోయిన చెత్తను ప్రక్షాలన చేసేలే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.